కడిగిన ముత్యంలా కవితక్క

- పటాకులు కాల్చి , స్వీట్లు పంచుకొని సంబురాలు చేసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

వనపర్తి టౌన్, ఆగస్టు 27 : కడిగిన ముత్యంలా ఎమ్మెల్సీ కవితక్క బయటికి వచ్చిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు అన్నారు. సుప్రీంకోర్టు ఎమ్మె ల్సీ కవితకు బెయిల్ మంజూరు చేయడంపై మంగళ వారం బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లాకేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో పటాకులు కాల్చి, స్వీట్లు తినిపించు కుంటూ సంబురాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ చట్టాన్ని అగౌరవపరుస్తూ కాంగ్రెస్, బీజే పీ నాయకులు చేస్తున్న వక్ర బాష్యలను ఖండి స్తున్నామన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ న్యాయ వ్యవస్థపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎటువంటి ఆధా రాలు లేకున్నా కే వలం ఆరోపణలతోనే ఒక ఆడ కూతురిని బంధించడాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించా రన్నారు. చివరికి న్యాయం, ధర్మం గెలిచిందని, ఈ తీర్పే రేపటి తుది తీర్పు అవుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు, కౌన్సిలర్లు గులాంఖాదర్, ఇమ్రాన్, నీల స్వామి, రహీం, తిరుపతయ్య, హేమంత్, జోయేబ్, రాము, సునిత్, మోహన్‌యాదవ్, ప్రేమ్‌కుమార్, లక్ష్మణ్, శంకర్, రాములు, తోట శ్రీను ఉన్నారు.

అయిజ పట్టణంలో బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కురువ పల్లయ్యకు స్వీట్లు తినిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు

న్యాయమే గెలిచింది..

అయిజ, ఆగస్టు 27 : దేశ అత్యున్నత న్యాయస్థానం బీఆ ర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు చేయడంపై బీఆ ర్ఎస్వీ, బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసుకున్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ కూడ లిలో బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు పల్లయ్య బీఆర్ఎస్ శ్రేణు లతో కలిసి స్వీట్లు పంచి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ .. ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో న్యాయస్థానా లపై పూర్తి నమ్మకం కలిగిందని, ఎందరు ఎన్ని కుట్రలు పన్నినా చివరికి న్యాయమే గెలిచిందని బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు కురువ పల్లయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రా ములు, రంగు మద్దిలేటి, నియోజకవర్గ మహిళా నాయకు రాలు ప్రేమలత, రమేశ్, వీరేశ్, రాజు పాల్గొన్నారు.

గట్టులో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

చివరికి ధర్మమే గెలిచింది

గద్వాల అర్బన్, ఆగష్టు 27 : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఐదు నెలల తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని బీఆర్ఎస్ నాయకుడు బాసు హన్మంత్ నాయుడు పేర్కొ న్నారు. కవిత బెయిల్ వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రం లోని కృష్ణవేణి చౌక్‌లో పటాకులు కాల్చి హర్షం వ్యక్తం చేశా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనవసరంగా కవితపై అక్రమ కేసులు బనాయించడం సరి కాదని విమర్శించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా చివరికి ధర్మమే గెలిచిం దని మరోసారి రుజువు అయిందని గుర్తు చేశారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు మద్దెలబండ శేఖర్ నాయుడు, మోనేశ్, తిమ్మప్ప, తిరుమలేశ్, మునెప్ప, అబ్బు, బీచుపల్లి, భాస్కర్, శివ, అన్సర్, సూరి, నర్సింహులు తదిత రులు ఉన్నారు.

గట్టు మండలంలో..

గట్టు, ఆగస్టు 27 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మంగళ వారం బెయిల్ మంజూరు కావడంతో మండలంలోని బీఆ ర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు నాయుడు ఆదేశాల మేరకు కార్యకర్తలు మండలకేంద్రంలో పటాకులు కాల్చి సంబు రాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, రాము, రాజు, బాసు గోపాల్, కృష్ణ, బాసు సూరి, బింజిమాన్, శాంతప్ప పాల్గొన్నారు.

వనపర్తి పట్టణంలో ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

గద్వాల పట్టణంలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దొడ్డిలో సంబరాలు..

మల్దకల్, ఆగస్టు 27 ; ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై మండలంలోని పెద్దొడ్డి గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హన్మంతు నాయుడు, నాగర్‌దొడ్డి వెంకట్రాములు ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి బీఆర్ఎస్ కార్యకర్తలు, పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధుసూదన్‌రెడ్డి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మదనాపురం, ఆగస్టు 27 : రానున్న రోజుల్లో మదనాపురం మండలాన్ని అ న్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలం లోని సరళాసాగర్ గెస్ట్‌హౌజ్‌లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ నియోజకవ ర్గంలో మదనాపురం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మండ లంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యక ర్తలు, అధికారులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ

మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్రూం కాలనీలో రూ.55లక్షలతో అం డర్ డ్రైనేజీ నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తు న్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగ న్న అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మ ధుసూదన్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్ల లో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అండర్ డ్రైనేజీ నిర్మా ణంతో పాటు సీసీరోడ్లు, మంచినీటి సౌక ర్యం, వీధి దీపాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

సంఘం భవన నిర్మాణానికి నిధులు ఇవ్వాలి

కొత్తకోట, ఆగస్టు 27 : పట్టణంలోని నాయీబ్రాహ్మణ సేవ సంఘం భవనా నికి రూ.10లక్షల నిధులు ఇవ్వాలని మంగళవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రె డ్డికి ఆ సంఘం నేతలు వినతిపత్రం అం దజేశారు. అందుకు స్పందించి ఎమ్మెల్యే సంఘం భవనానికి నిధులు కేటాయిస్తా నని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఎ మ్మెల్యేను శాలువాతో సత్కరించారు. వి నతి పత్రం అందజేసిన వారిలో సం ఘం అధ్యక్షులు కృష్ణయ్య, యాదగిరి, భాస్క ర్, కృష్ణయ్య, చంద్రమోహన్, రాజేశ్, శ్రీరాములు, రామస్వామి, శంకర్, మాసన్న, సురేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

లక్ష్మన్న మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మదనాపురం, ఆగస్టు : మండలం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ నాయకుడు మాసన్న తండ్రి లక్ష్మన్న అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళ వారం కొత్తపల్లి గ్రామానికి చేరుకొని లక్ష్మన్న మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

వడ్డేపల్లి, ఆగస్టు 27 : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఈనెల 30వతేదీ ఉదయం 9గంటలకు శాంతినగర్‌లోని రవీంద్ర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్ర టరి జితేందర్, మల్లీశ్వరి తదితరులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎంతఈో నర్సింహ ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. బోనఫైడ్ తీసుకొని పోటీలకు రావాలని వారు తెలిపారు.

ప్రతి గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటుచేయాలి

పోలీస్ స్టేషన్‌లో కేసుల వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ గిరిధర్

- ఎస్పీ గిరిధర్

ఆత్మకూరు, ఆగస్టు 27: మండలం లోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేయాలని ఎస్పీ గిరిధర్ అన్నా రు. మంగళవారం ఆత్మకూరు పోలీస్‌స్టే షన్‌ను తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరి సరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. అనంతరం ఠాణా లోని రికార్డులను పరిశీలించి దొంగత నాలు, రోడ్డు ప్రమాదాలు తదితర కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమారాలను ఏర్పాటుచేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాబోయే గణేశ్ ఉత్సవాలపై నిర్వాహకులతో సమావేశం ఏర్పాటుచేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచించాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ పాల్గొన్నారు.

ఐజీని కలిసిన ఎస్పీ

అమరచింత, ఆగస్టు 27: సొంత గ్రామంలో ఆలయ పునర్ నిర్మాణ పనుల కోసం దేవదాయశాఖ అధికారు లను తీసుకొచ్చిన హైదరాబాద్ ఐజీ రమే శ్‌రెడ్డిని మంగళవారం ఎస్పీ గిరిధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసంద ర్భంగా ఆయన జిల్లాలోని శాంతి భద్రత లపై ఐజీకి వివరించారు. వారితో పాటు డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆత్మకూర్ సీఐ శివ కుమార్, ఆత్మకూర్, అమరచింత ఎస్సైలు నరేందర్, సురేశ్ ఉన్నారు. అంతకు ముందు డీఎస్పీ వెంకటేశ్వర్లు అమర చింత పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

డీఎల్‌పీవోకు వినతి పత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నేతలు

వనపర్తి టౌన్, ఆగస్టు 27: గ్రామ పం చాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న స మస్యలను పరిష్కరించాలని ఏఐటీయూ సీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి , జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ ఆ ధ్వర్యంలో కలెక్టరేట్‌లోని డీఎల్‌పీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కా ర్మికులకు ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికు లకు గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వా లని కోరా రు. అలాగే విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు రూ.40లక్షలు చెల్లించాలని, కార్మికులకు ప్రమాద బీమా సౌక ర్యం కల్పించాలన్నారు. కార్యక్ర మంలో ఏఐటీయూసీ అనుబంధ గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు నారాయణ, శాంతన్న, శ్రీను, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జములమ్మ కల్యాణం

గద్వాల రూరల్, ఆగస్టు 27: నడిగడ్డ ఇలవేల్పు జము లమ్మ కల్యాణం వైభంగా నిర్వహించారు. ఆలయ ఈవో పురేందర్, చైర్ పర్సన్ గాయత్రీ పాలక మండలి సభ్యులు, వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య 12:15గంటలకు అ మ్మవారికి కల్యాణం నిర్వహించారు. అంతకు ముందు ఎ మ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు తీ సుకురాగ ఆలయ ఈవో, అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అలాగే మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత కల్యాణోత్సవంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే బండ్ల మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తు లకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్య క్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సతీశ్‌కుమార్, గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు గడ్డం కృష్ణారెడ్డి, సత్యారెడ్డి, వేణుగోపాల్, సతీశ్‌కుమా ర్, ఆలయ డైరెక్టర్లు కాంమ్లె, అభిలాష్, గోవింద్, భగీరథ వంశీ, ధర్మనాయుడు, శంకర్, వీరేశ్, మౌలాలీ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రభుత్వం చేయూత

గద్వాల, ఆగస్టు 27 : ప్రభుత్వం దివ్యాంగులకు చేయూ తనిస్తుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ది వ్యాంగులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ఎలక్ట్రికల్ ట్రైసై కిళ్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ దివ్యాంగులు ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 20మంది దివ్యాంగులకు ఎమ్మెల్యే వాహనాలు అందజేశారు. 80శాతం వైకల్యం కలిగిన వారికి హైదరాబాద్‌కు చెందిన అలింకో సంస్థ ట్రైసైకిళ్లు అందజే యగా వాటిని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకుడు చంటి పాల్గొన్నారు.

కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దంపతులు

బోనమెత్తిన గద్వాల, వనపర్తి

- పండుగ వాతావరణంలో పల్లెలు

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, ఆగస్టు 27 : జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలోని ఆయా మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో పోచమ్మ బోనాల పండుగను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. మహిళలు గ్రామాలలో ప్రత్యేకంగా అలంకరించిన మట్టి కుండల్లో నైవేద్యాన్ని తయారు చేసుకొని తలపై పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మ వారి ఆలయం చుట్టూ ప్రదిక్షణలు చేసి మొక్కులు చెల్లించు కున్నారు. అదేవిధంగా బోనాల ఊరేగింపులో పోతురాజు వేషధారణలతో నృత్యాలు, డప్పు వాయిద్యాలతో పండు గను ఘనంగా నిర్వహించుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, పొటేళ్లు అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. కార్యక్రమంలో గ్రామాల రైతు కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు ఉన్నారు.

బెక్కెంలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

వనపర్తి పట్టణంలో మర్రికుంటలో బోనమెత్తి ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

పెబ్బేరులో బోనాలు సమర్పిస్తున్న మహిళలు

వీపనగండ్లలో పోషమ్మ ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణ చేస్తున్న మహిళలు

ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన ఉండాలి

గద్వాలటౌన్, ఆగస్టు 27 : ప్రతి ఒక్కరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాలపై అవగా హన ఉండాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్దప్ప సూచిం చారు. జిల్లా కేంద్రంలోని ఆశాఖ కార్యాలయంలో ఆయూ ష్మాన్ ఆరోగ్య ఎంఎల్‌హెచ్‌పీ సిబ్బందితో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంప్రహెన్సీవ్, ప్రైమరీ హెల్త్‌కేర్, హెచ్‌బీవీ, ఎయిడ్స్, దిశా కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యాధులు ప్రబలే విధానం, చికిత్సలను వివ రించాలని సూచించారు. విధులపై నిర్లక్ష్య ధోరణి సరి కాదని సూచించారు. సమావేశంలో డిప్యూటీ సివిల్ సర్జన్ సంధ్యాకిరణ్మయి, డీపీఎం మాధవి, రామాంజ నేయులు, శ్యాంసుందర్, బీఏఎంఎస్ డాక్టర్లు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎస్‌జీఎఫ్ క్రీడలు

ధరూరు, ఆగస్టు 27 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో అండర్- 14, 17 అథ్లెటిక్ పోటీలను ఈనెల 29వ తేదీనుంచి నిర్వహించనున్నట్లు ఎంఈవో సు రేశ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు జీహెచ్ఎం ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలో ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించి ఆధార్, బోనఫైడ్ రిపోర్ట్‌తో మండల కన్వీనర్ శ్రీనివాసులను గురువారం ఉదయం 9 గంటలలోపు సంప్రదించాలని సూచించారు.

స్పాట్ అడ్మిషన్లకు ఆహ్వానం

కొత్తకోట,ఆగస్టు27: పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యా ర్థులకు ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశం కోసం వీపనగండ్ల (కొత్తకోట) సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళా శాలలో బుధవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దయాకర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు ఎంపీసీ , బైపీసీ ఇంగ్లిష్ మీడియం మిగిలిపోయిన సీట్లకోసం స్పాట్ అడ్మిషన్ ఉంటుందని తెలిపారు. హాజరయ్యే విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో రావాలని సూచించారు. ఎంపీసీలో 13 సీట్లు ఉండగా ఎస్సీ-7, ఎస్సీ(సీ)-1, ఎస్టీ-2, బీసీ-1, బీసీ ఈ-1, ఓసీ-1, బైపీసీలో 19 సీట్లు ఉండగా ఎస్సీలకు 13, ఎస్సీ (సీ)-1, ఎస్టీ-2, బీసీ-1, బీసీ ఈ-1, ఓసీ-1 ఉన్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఒరిజినల్ టీసీ, బోనఫైడ్, కుల ధ్రువీకరణ పత్రంతోపాటు విద్యార్థి , తల్లిదండ్రుల ఆధార్, రేషన్‌కార్డు, ఐదు ఫొటోలతో అన్ని రెండు సెట్ల జిరాక్స్‌తో రావాలన్నారు.

3న వీర తెలంగాణ నాటిక ప్రదర్శన

అలంపూర్,ఆగస్టు 27: అలంపూర్ పట్టణంలో సెప్టెం బర్ 9వ తేదీన వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికో త్సవం సందర్భంగా ప్రజా నాట్యమండలి రాష్ట్ర కళాకా రుల ఆధ్వర్యంలో నాటిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ప్రజా నాట్యమండలి జోగుళాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు అలీ అక్బర్,కార్యదర్శి ఆశన్న మంగళవారం ప్రకటనలో తెలి పారు. నైజాం నవాబు కాలంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాలు ఏవిధంగా కొనసాగాయి, ప్రజలు ఏవిధంగా ఇబ్బందులు పడ్డారో, ప్రజలు పోరాడిన విధా నాన్ని కళాకారులు ఆటపాటలతో ప్రదర్శిస్తారని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సరస్వతీ విద్యార్థులు

వడ్డేపల్లి, ఆగస్టు 27 : శాంతినగర్‌లోని సరస్వతీ పాఠ శాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మమత, రవి మంగళవారం ప్రకటనలో తెలిపారు. చిత్రలేఖనంలో రెండో స్థానంలో గంగా నిషిత, వ్యాసరచన పోటీల్లో రెండో స్థానంలో నందిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలి పారు. సెప్టెంబర్ 2వ తేదీన ముచ్చింతల్‌లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో నిర్వహించే పోటీ పరీక్షలో పాల్గొంటారని తెలిపారు.

కర్నూల్‌లో ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలి

వడ్డేపల్లి, ఆగస్టు 27 : తెలంగాణ రాష్ట్ర బార్డర్‌కు సమీ పంలో ఉన్న కర్నూల్ ప్రైవేట్ దవాఖానలో నడిగడ్డ ప్రాంత వాసులకు ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలని ఆంధ్రా సీఎం చంద్రబాబు నాయుడును పార్టీ సీనియర్ నాయకులు గజేంద్రగౌడ్ హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజే శారు. కర్నూల్ దవాఖానల్లో ఆరోగ్యశ్రీ వర్తింప జేస్తే పేద లకు మేలు జరుగుతుందని వివరించారు.

డ్రైనేజీలను శుభ్రం చేయాలి

రాజోళి, ఆగస్టు 27: మండలకేంద్రంలో డ్రైనేజీలను శుభ్రం చేయాలని కేవీపీఎస్ మండల నాయకుడు విజయ్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆర్డీటీ కాలనీలో రోడ్లపై నీరు నిలిచి డ్రైనేజీల్లో మురుగు పేరుకుందని వాటి ని శుభ్రం చేయాలని మంగళవారం పంచాయతీ కార్యదర్శి కృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దేవ రాజు,శీలన్న, సులేమన్, కాజన్న పాల్గొన్నారు.

ద్రంకెన్ డ్రైవ్‌లో 9మందికి జైలు శిక్ష

ఎర్రవల్లి చౌరస్తా, ఆగస్టు 27 : ద్రంకెన్ డ్రైవ్‌లో 9మందికి జైలు, జరిమానా విధింధ్చన ఘటన కోదండాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై స్వాతి కథనం ప్రకారం మంగళవారం కోదండాపూర్ పీఎస్ పరిధిలో ద్రంకెన్ డ్రైవ్ నిర్వహించగా 9మందిని అదుపులోకి తీసుకొని అలంపూర్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చినట్లు తెలిపారు. 9మందికి నాలుగు, రెండు రోజులు జైలుశిక్షతోపాటు రూ.2వేలు జరి మానా విధించినట్లు ఎస్సై స్వాతి తెలిపారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ధరూరు, ఆగస్టు 27 : ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ సం ఘం మండల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. టీపీఈటీ ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసి యేషన్ మండల సభ్యులు మండల అధ్యక్షుడు అయూబ్ ఆధ్వర్యంలో మంగళవారం తాసీల్దార్‌కు వెంకటేశ్వర్లుకు విన తిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జీ వన భృతి కోసం మేము చేస్తున్న వృత్తికి ప్రభుత్వం సహకా రం అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్య దర్శి వెంకట్రాములు, కమిటీ సభ్యులు రాఘవేంద్ర, జయ న్న, వహీద్, మురళి, నర్సింహులు, ప్రసాద్, మాలిక్, సంప త్, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

అయిజ, ఆగస్టు 27 : మండలంలోని భూంపురం జెడ్పీ హెచ్ఎస్ విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. గతేడాది 9వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 10మంది విద్యార్థులకు బయోస్టాడ్ ఇండియా లిమిటెడ్, బయోజైమ్ ప్రగతి ఉపకార వేతనాలను మంగళవారం అందజేశారు. ఒక్కో విద్యార్థికి రూ. 2,500చొప్పున రూ. 25వేల నగదును విద్యార్థులకు అందజేశారు. కార్యక్ర మంలో హెచ్ఎం వకుల మాలిక, కంపెనీ ప్రతినిధులు సురేశ్, నరేశ్‌కుమార్, వేణుగోపాల్, ఉపాధ్యాయులు భీమే శ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

మల్దకల్, ఆగస్టు 27 : మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని మండల నోడల్ అధికారి నరేశ్ హెచ్చరిం చారు. మానిటరింగ్‌లో భాగంగా మంగళవారం మండలం లోని నీలిపల్లి, చర్లగార్లపాడు గ్రామాల్లోని ప్రాథమిక పాఠ శాలలను తనిఖీ చేశారు. నీల్లిపల్లి పాఠశాలలో ప్రార్థన సమ యానికి అక్కడి వెళ్లి విద్యార్థులతో కలిసి ప్రార్థన చేయించా రు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీదేవి, మురళీధర్‌రెడ్డి, ఉపా ధ్యాయులు తిమ్మప్ప, శ్రీనివాసుల నాయుడు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

బాధిత కుటుంబానికి పరామర్శ

పాన్‌గల్, ఆగస్టు 27 :మండలకేంద్రానికి చెందిన బీఆర్ ఎస్ నాయకులు కరకాల శేఖర్‌రెడ్డి(83) మంగళవారం అనా రోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మండలకేంద్రంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాంచందర్‌యాదవ్, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వైభవంగా కృష్ణస్వామి జననం

మల్దకల్, ఆగస్ట